## మురుగునీటి ముంపులో టీచర్స్ కాలనీ



- ఏళ్లుగా పరిష్కారం లేని డ్రైనేజీ సమస్యపై మున్సిపల్ అధికారులకు వినతి... ఏళ్లుగా నిలిచిన మురుగునీరు

5



## బీజాపురం అడవుల్లో భారీ గోదాం పట్టుబడె..!!

- బాంబులతయారీకి దోహదప డె ఆయిల్,డ్రమ్ములు,,,
- నల్గొండ నుంచి బీజాపూర్ కు రవాణా అన్నల భారీ కారా గారం వెలుగులోకి..

7


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

సోమవారం 02-03-2026




# అభివృద్ధి దిశగా మేడారం..!!

### మరొక 200 ఏండ్లు గుర్తుండె విధంగా పనులు..

మేడారాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టడమె లక్షంగా పనులు ముందుకు పోతున్నాయి ఇందులో భాగమె గద్దెలనిర్మాణం విస్తరణ,,భక్తులు దేవతలదర్సనలో ఇబ్బందులు పడకుండా తక్కవ సమయంలో ఎక్కువమంది దర్సనం చేసుకునే విధంగా ఆర్కియలోజి పనులు రూపొంచినట్లు ఉమ్మడివరంగల్ జిల్లాల ఇంచార్జి రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి అన్నారు మంత్రిసీతక్క,,ఎం పి బలరాంనాయక్ తో కలిసిములుగుజిల్లాలోని మేడారాన్ని సందర్సించారు రాత్రి ఇక్కడెబసచేసి ఆదివారం దేవతల దర్సనం చేసిమొక్కులు సమర్పించుకున్నారు.

ఏటురునాగారం డిడి9వార్త మార్చి 01

- పచ్చనిచెట్లనీడనె భక్తులకు మనోహరం,,,
- సీతక్క ఆలొచనలు కృషినె ముఖ్యమంత్రి చొరవ,,
- మాస్టర్ ప్లాన్ ను లొ పనులు శాశ్వతం చేస్తాం,,,

2

## మరొయాదాద్రిగమల్లూరు గుట్ట..!!



- కోర్కెలు తీర్చెలక్ష్మిన రసింహ స్వామిదీ వెనలు..
- ఔషద గుణాలు గల హరిత హరం మల్లూరు గుట్ట...
- చింతామణి నీళ్లు తాగుతూ ఎంతొ ఆరోగ్యకరం.. సీతక్క

5

## మన్యంలో మంత్రుల పర్యటన..

- సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క.
- ఎంపీ పోరిక బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని..

2





# అభివృద్ధి దిశగా మేడారం..!!

**ఏటురునాగారం డిడి9వార్త మార్చి 01**

ఈసందర్భంగా పొంగులేటి మాట్లాడుడుతు పుణ్యక్షేత్రమైన మేడారం దేవతలసన్నిదిలో ఓ రాత్రి నిద్రచేస్తె దేవతలు ఆశీర్వదీస్తారని పూర్వకాలపు పెద్దలు అంటుండెద న్నారు మేడారాన్ని 200 ఏండ్లు ముందుతరాలకు భవిష్యత్తు గుర్తుండె విధంగా అభివృద్ధి చేస్తున్నట్లు స్వయన ముఖ్యమంత్రి రేవంత్ రొడ్డినె మంత్రివర్గభేటిలో నివేదిక ఉంచార న్నారు దానికి అందరం ఆమొదం తెలిపినట్లు చెప్పారు సీతక్క ఆలొచనల ప్రకారం మంత్రికృషి పట్టుదల ఏకమై తెనె ములుగుజిల్లాలో అభివృద్ధికి బాట లు వేస్తున్నట్లు తెలిపారు మేడారం సందర్శించె భక్తులకు ఇక్కడి అడవులె మనిహరంగా నిలుస్తాయన్నారు, జంప న్నవాగు ఇకనుంచి భక్తులు నిరంతరం స్నానాలు చేసెవిధంగా నీటినివిడుదల చేస్తారన్నారు టూరిజలో బాగంగా అభివృద్ధిచేస్తారన్నారు పనులు శాశ్వ తంగా చేసెందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్దంచేయలని ఆదేశించారు జాార పరిసరాలు ఎని మిది సెక్టారులు భక్తులు విడిదుచేసె ప్రాంతాలుగా పరశీలించినట్లు తెలిపా రు ఈ ఏరియలలో భక్తులకు తాగునీరు ,,పారిశుద్యం లేకుండా పనులుచే యించాలి రోడ్లనిర్మాణం చోపట్టాలి ఇంగ్లీష్ మిడియి రోడ్డు,గద్దెల ముం దుబాగంనుంచి చిలకల గుట్టరోడ్డు జంపన్నవాగు మంచె న్చి ఊరట్టం కాజువె దాక రోడ్డు సి సి గా మార్చాల్సింది జిల్లాకలెక్టర్ దివాకర్ టి ఎస్ఎ. .స్పికేక న్,,అదనపుకలెక్టర్ ములుగు డి ఎస్పి రవిందర్ పస్రా సి ఐ దయాకర్ తాడ్వాయి.. మేడారం.. పస్రా ఎస్సెలు పూజారులు దేవా య అధికారులు ఈ వొ... కాంగ్రెసుపార్టీ మార్కెట్ చైర్ పర్సన్ గ్రంథాలయ చైర్ మేన్ .. మేడారం ట్రస్టుచైర్ పర్సన్ సుకన్య– సునీల్ జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్ సర్పంచు ఫీరీ లభారతి– వెంకన్న కాంగ్రేసునాయకులు

# మన్యంలో మంత్రుల పర్యటన..

**మార్చి 01 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలో నూత నంగా ఎన్నికైనటువంటి స ర్పంచులకు ఉప సర్పంచులకు రాష్ట్ర రెవెన్యూ గృహ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదివారం మం డల కేంద్రంలోని కౌఫిడ్  ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు ఉపసర్పంచులకు అభినందనలు తెలుపుతూ.. గ్రామా లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత  సర్పంచ్ల దేనిని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని వారు



తెలియజేశారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటామని, ప్రతి పంచా యతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తా మని వారు తెలియజేశారు. ఇది ప్రజా ప్రభుత్వమని, రైతు రాజ్యం అని అం దుకుగాను రైతులకు రైతు బీమా, సన్న ఒడ్లుకు బోనస్ చెల్లించామని, నిరు ద్యోగులకు 77 వేల ఉద్యోగాలు కల్పిం చామని, ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తామని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని మంత్రులు తెలియజేశారు.



**మండలంలోని ప్రధాన సమస్యలు తక్షణమే తీర్చాలి..**

మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. వెంకటాపురం మండలంలో గల పా లెం వాగు ప్రాజెక్ట్ మరమ్మత్తులు, సెంట్రల్ లైటింగ్, ఇందిరమ్మ ఇళ్లను పెంచాలని, వెంకటాపురం నుండి చర్ల వరకు నూతన ఆర్ అండ్ బి రోడ్డు ప్రధాన రహదారిని నిర్మించాలని, నాయకులు మంత్ర దృష్టికి తీసుకు వెళ్లారు. దీనికిగాను మంత్రులు స్పంది స్తూ త్వరలోనే సమస్యలు పరిష్కరి స్తామని సభా వేదికగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచ లం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, మహబూబాద్ పార్ల మెంట్ సభ్యులు కోరిక బలరాం నాయక్, మాజీ శాసనమండి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, చర్ల మా ర్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీను, పిఎసి ఎస్ మాజీ చైర్మన్ చెడం మోహన్ రావు, భద్రాచలం కాంగ్రెస్ బ్లాక్ అధ్య క్షులు చిడం సాంబశివరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు మన్యం సునీల్ బాబు, యువజన విభాగమ అధ్యక్షుడు సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్, రవి, నాగేశ్వరరావు, రమేష్, దర్రరవి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- **సీఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్.**




**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
గ్రామపంచాయతీ కార్మికులకు 6 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల క్రమంగా వేతనాలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం పాలకుర్తి సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేందర్ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు వ్యతిరేకమైన జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మల్టీ పర్పస్ వర్కర్ విధానం వలన కార్మికులు అన్ని రకాల పనులు చేయాలని చెప్పడంతో నైపుణ్యం లేని పనులు కూడా కార్మికులతో చేయించడం వలన ప్రమాదాలను జరిగి మరణిస్తున్నారని అన్నారు. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి వేతనాలు పెంచాలని అన్నారు. పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా కార్మికులను అదనంగా నియమించాలని పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్లో పేరు నమోదు కాని కార్మికులను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంత్యక్రియల ఖర్చులు 20వేల రూపాయలకు పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో గుండ్ల నరసయ్య, మామిడి రవి, సామర్ల చిన్న సాంబయ్య, ఉడుత ఓదెలు, సత్యపాల్ రెడ్డి, అబ్దుల్, కొమురమ్మ, సాంబయ్య, స్వామి, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు వెంకటాపూర్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు: పాలకుర్తి సురేష్ మండల ప్రధాన కార్యదర్శి: ఉడుత ఓదెలు కోశాధికారి: మారేపల్లి స్వామి. ఉపాధ్యక్షులు: పక్కల సాంబయ్య, సత్యపాల్ రెడ్డి, అబ్దుల్ రవుఫ్, కళ్లెపు రమేష్, సహాయ కార్యదర్శిలుగా : నవాబు, మల్యాల కవిత, గొర్రె రాజయ్య, దైనంపల్లి చిరంజీవి. కమిటీ సభ్యులుగా మిడిదొడ్డి రాజు చిలువేరు రవి చీదర్ల భద్రయ్య, సతీష్, లక్ష్మణ్, బీరెల్లి తిరుపతి, గడ్డమీద కొమరమ్మ, అన్నబోయిన రవి, భద్రయ్య, జెట్టి ఓదెలు తదితరులు ఎన్నికయ్యారు.



## జీడీకే1 ఇన్‌క్లైన్‌లో
# రికార్డు స్థాయి ఉత్పత్తి

- **ప్రొడక్షన్ డే సందర్భంగా 806 టన్నుల ఉత్పత్తి –1.2 ఓఎంఎస్ సాధన.**

**డిడి9 వార్త/ రామగుండం మార్చి 01:**
సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలోని జీడీకే-1 ఇన్‌క్లైన్‌లో నిర్వహించిన ప్రొడక్షన్ డే విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గని సిబ్బంది అత్యుత్తమ పనితీరుతో 806 టన్నుల ఉత్పత్తి, 736 టన్నుల డిస్పాచ్ సాధించి 1.2 ఓఎంఎస్ నమోదు చేశారు. ఇటీవలి సంవత్సరాల్లో ఇదే అత్యధిక రికార్డుగా నిలిచింది. రోజుకు నిర్దేశించిన లక్ష్యం 656 టన్నులు కాగా, దానిని మించి సాధించడం గని సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. ఈ విజయంపై ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ ఏజెంట్ ఎల్. రమేష్, మేనేజర్ సుధీర్ జక్కుల్వార్, గని అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మంగపేట ఏటూరునాగారం గోవిందరావుపేట మండలాల్లో
# వడగండ్ల వాన పడి నష్టపోయిన రైతులు

- **నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వానికి**
- **బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
*గత సంవత్సరం పడ్డవడగళ్ల వానకు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిరంకుశ వైఖరి వైఖరి ఖండించాలని టిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు 10000 రూపాయలను వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రకటించి కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి నిదర్శనమని తెలిపారు. ములుగు జిల్లాలోని గోవిందరావుపేట ఏటూరునాగారం మంగపేట మండలాల్లో వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించినప్పటికీ సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగకపోవడం సిగ్గుచేటు అని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ, "రైతుల కష్టాలను మాటల్లోనే పరిమితం చేయడం తగదు. ప్రకటించిన నష్టపరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులను మరింత ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి తక్షణ చర్యలు తీసుకోవాలి, అని తీవ్రంగా విమర్శించారు. మంత్రులు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు. తప్ప ఇప్పటివరకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మంత్రులు మేల్కొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలి లేనిపక్షంలో రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కూడా హెచ్చరించారు.



# చందనాపూర్ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర

- **రామప్ప–లక్నవరం పర్యటనతో ప్రకృతి, చరిత్రపై ప్రత్యక్ష అవగాహన.**

**డిడి9 వార్త / రామగుండం మార్చి 01:**
స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా రామప్ప దేవాలయం - లక్నవరం ప్రాంతాలను సందర్శించి ఉత్సాహభరిత అనుభవాలు పొందారు. ప్రకృతి సౌందర్యం, చారిత్రక విశిష్టతలపై ప్రత్యక్షంగా తెలుసుకుంటూ విద్యార్థులు ఆనందంగా గడిపారు.ఈ విహారయాత్రను గ్రామ సర్పంచ్ కొండ శ్రీనివాస్ మంజుల జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు మాణిక్యమ్మ, మైథిలి, మమత, ఆశ్రిత, స్రవంతి తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. పుస్తకాలకు మించి అనుభవజ్ఞానం అందించిన ఈ విహారం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఇరాన్ పైన ఇజ్రాయిల్ అమెరికా దాడులను ఖండించండి

- **సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా పిలుపు.**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు మండల కేంద్రంలోని స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలోని భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి ముత్యాల రాజు అధ్యక్షతన సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా, హాజరై మాట్లాడుతూ... ప్రపంచంలోని చమురు ఉత్పత్తి చేసే దేశాలు అయినా పశ్చిమాసియా దేశాల పైన చమురుపైన గుత్తాధిపత్యం కోసం అమెరికా ఇజ్రాయిల్ దేశాలు దాడులు చేస్తూ ఆయా దేశ అధ్యక్షులను బంధించడం లేదా చంపడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే వెనిజులా దేశ అధ్యక్షుడిని అతను భార్యను బంధించి చమురు ఉత్పత్తి చేసే దేశాలైన ఇరాన్ పైన దాడులు చేస్తూ ఆ దేశ సహజ వనరులను తక్కించుకోవడం కోసం సకల ప్రయత్నాలు చేస్తూ భయంకర వాతావరణాన్ని సృష్టిస్తూ నరమేధం సృష్టిస్తున్నారన్నారు. అమెరికా ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద పోకడలకు వ్యతిరేకంగా భారత ప్రధాని ఖండించాలని ఈ సమావేశంలో పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బోడ రమేష్ గుడుమే సదయ్య మామిడి నటరాజ్ మంకిడి కృష్ణయ్య భూక్యాపురం సింగ్ మహేందర్ వాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో కఠిన నిషేధాజ్ఞలు

- బహిరంగ మద్యం సేవనంపై కొనసాగింపు – డీజే, డ్రోన్లపై ఆంక్షలు.
- మార్చి 1 నుంచి ఏప్రిల్ 1 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలు.



**డిడి9 వార్త / రామగుండం మార్చి 01:**

సాధారణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగంగా మద్యం సేవించి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మద్యం మత్తులో రోడ్లపై అసభ్య ప్రవర్తనతో ప్రజలకు అసౌకర్యం కలుగుతుండటంతో ప్రజల భద్రత కోసమే ఈ నిషేధాజ్ఞలు విధించామని తెలిపారు. ఈ ఆంక్షలు 01 032026 నుంచి 01042026 వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే కాల పరిమితి పొడిగించవచ్చని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) సెక్షన్ 223, హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డీజే సౌండ్స్, డ్రోన్లపై నిషేధం కొనసాగింపు భారీ శబ్దాలతో కూడిన డీజే సౌండ్స్ వినియోగం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో డీజే సౌండ్స్‌పై నిషేధాన్ని పొడిగించినట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ అవసరమైతే సంబంధిత ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేని డ్రోన్ల వినియోగంపై కూడా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

**సిటీ పోలీస్ యాక్ట్ అమలు – సభలు, ర్యాలీలకు నో ఎంట్రీ**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో 01032026 ఉదయం 6 గంటల నుంచి 01042026 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. బంద్‌ల పేరిట కార్యాలయాలు, సంస్థలను బలవంతంగా మూసివేయించేందుకు ప్రయత్నిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.



# వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**బోనకల్,మార్చి 01,(డీడీ9 వార్త):**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు నందిని దంపతుల పెద్ద కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహం మార్చి 5వ తేదీన జరగనున్న నేపథ్యంలో మండలం బీసీ సెల్ మండల అధ్యక్షుడు,ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు టిడిపి జిల్లా నాయకుడు మరీదు బరకయ్య నెమలిలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో వివాహ పత్రికలను దేవుడికి సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# ఉద్యమంలో అసువులు బాసిన.. మాదిగ అమరవీరులకు ఘననివాళి..

**మార్చి 01 డిడి 9 వార్త వెంకటాపురం.**

మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో విరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణపాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేల రాలిన మాదిగ ఉద్యమ వీరులకు వెంకటాపురం మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ జెండా దగ్గర ఘనంగా నివాళులర్పించిన వెంకటాపురం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ ఉద్యమ విజయం మాదిగ అమరులకు అంకితం అని, మాదిగ అమర వీరులను 10 నిండా తలుచుకొని ఘనమైన నివాళులు అర్పిద్దాం, వారి త్యాగాలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటుదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్సీ నియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, యాసం మహేష్ మాదిగ , తిప్పనపల్లి సంపత్ మాదిగ, కోకిల సమయం మాదిగ, పులుసుపాటి చిరంజీవి మాదిగ, వెంకటేష్, వేల్పుల వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# మండల అధ్యక్షుని పరామర్శించిన మంత్రులు..

**మార్చి 01 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ తల్లి గారు అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగిన విషయం తెలుసుకొని, మండల కేంద్రానికి పర్యటనలో భాగంగా వచ్చిన మంత్రులు ముందుగా సయ్యద్ హుస్సేన్ నివాసానికి వెళ్లి ఆయనని పరామర్శించారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని మేము అందరం మీకు తోడుగా ఉన్నామని.. వారు ఆయనతో అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తోపాటు.. ఎంపీ పోరిక బలరాం నాయక్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# మంగపేట ఎటురునాగారం గోవిందరావుపేట మండలాల్లో వడగండ్ల వాన పడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వానికి

- ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు
- గత సంవత్సరం పడ్డవడగళ్ల వానకు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిరంకుశ వైఖరి వైఖరి ఖండించండి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరాకు 10000 రూపాయలను వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రకటించి కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ వైఖరికి నిదర్శనం.



**మంగపేట మార్చి 01డీడీ 9 వార్త**

ములుగు జిల్లాలోని గోవిందరావుపేట ఏటూరునాగారం మంగపేట మండలాల్లో వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించినప్పటికీ సంవత్సరం గడిచినప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగకపోవడం సిగ్గుచేటు అని కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ,

“రైతుల కష్టాలను మాటల్లోనే పరిమితం చేయడం తగదు. ప్రకటించిన నష్టపరిహారాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలి. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులను మరింత ఇబ్బందులకు గురిచేయడం అన్యాయం. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి తక్షణ చర్యలు తీసుకోవాలి, అని తీవ్రంగా విమర్శించారు. మంత్రులు నియోజకవర్గంలో పర్యటనలు చేస్తున్నారు తప్ప ఇప్పటి వరకు వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు ఇప్పటికైనా మంత్రులు మేల్కొనిరైతులకు నష్టపరిహారం చెల్లించాలి లేనిపక్షంలో రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని కూడా హెచ్చరించారు.

# అర్హులైన ప్రతిఒక్కరికిఇందిర మ్మ ఇళ్లు...!!

- పేదోడి కలనుసాకారంచేస్తు న్నా ప్రజా ప్రభుత్వం...,
- ఇండ్లను త్వరితగతిననిర్మా ణం పూర్తి చేయాలి...,
- పేదప్రజలకు ఇళ్లు ఇవ్వడమె లక్షంగా పనులు...,
- సొంత ఇంటికి నేరవేర బొతుంది...,
- రాష్టపంచయితీరాజ్ , శిశుసం క్షేమ శాాల మంత్రి సీతక్క.



**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 01**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, ప్రజా ప్రభుత్వం పేదవారికి కలలను సాకారం చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం ఏటూరు నాగారం మండలం కేంద్రంలోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ ఫంక్షన్ లో మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలిసి ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామానికి చెందిన 90 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల ను,అందచేశారు ఏటూరు నాగారం మండలనికి చెందిన 38 మంది లబ్ధిదారులకు చెక్కు లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కమాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు పేదవాడి కలను సకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, మంజూరు చేసిన ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణం పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కొండాయి గ్రామం లో పార్టీలకు అతీతంగా 90 మందికి ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ,

**జంపన్నవాగుపై వంతెన నిర్మాణం,,!!**

రూ16 కోట్ల రూపాయల నిధులతో పటిష్టంగా అత్యంత నాణ్యత ప్రమాణాలతో వంతెన నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉంటే ఇంటి నిర్మాణానికి తక్షణమే లక్ష రూపాయల రుణాన్ని అందిం చడం జరుగుతుందని అన్నారు. కొండాయి గ్రామం జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్నందున మంజూరు అయిన ఇండ్లను సురక్షిత ప్రాంతంలో నిర్మించు కోవాలని లబ్ధిదారులకుమంత్రిసూచించారు. ప్రభుత్వం ములుగు ప్రాంతా న్ని గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా సంక్షేమ పథకాలకు అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు ఈ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

**ఏటూరు నాగారంలో కల్యా ణ లక్ష్మి చెక్కుల పంపిణి,,,!!**

మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ తో కలిసి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఎవరైనా బాల్యవివాహాలు చేయడానికి, చేసుకోవడానికి సిద్ధపడిన జైలు శిక్షతో పాటు కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,డి పి ఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ ఎస్.సూర్యనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మురుగునీటి ముంపులో టీచర్స్ కాలనీ

- ఏళ్లుగా పరిష్కారం లేని డ్రైనేజీ సమస్యపై మున్సిపల్ అధికారులకు వినతి... ఏళ్లుగా నిలిచిన మురుగునీరు
- మేయర్, కమిషనర్‌కు నివాసితుల వినతి

**డిడి9 వార్త / రామగుండం మార్చి 01:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ వార్డు టీచర్స్ కాలనీలో సంవత్సరాలుగా డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎత్తైన ప్రాంతాల్లోని 5-6 కాలనీల మురుగు, వర్షపు నీరు సరైన అవుట్‌లెట్ లేకపోవడంతో టీచర్స్ కాలనీలోకి చేరి నిలిచిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కెసిఆర్ కాలనీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి రాజీవ్ రహదరి రోడ్ (హీరో హోండా షోరూమ్ వెనుక) వరకు విస్తరించిన ఈ ప్రాంతంలో దుర్వాసన, దోమల బెడద పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని తెలిపారు. పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతుండటంతో వైద్య ఖర్చులు భరించలేని స్థాయికి చేరాయని వాపోయారు. ఈ దీర్ఘకాలిక సమస్యపై మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, ప్రదేశాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని టీచర్స్ కాలనీ వాసులు మేయర్, మున్సిపల్ కమిషనర్‌ను కోరుతున్నారు. ఇట్టి సమస్యపై కొత్తగా ఎన్నికైన మేయర్ గారు స్పందిస్తారా లేదా వేచి చూడాల్సిన అవసరం ఉంది.

# మరో యాదాద్రిగ మల్లూరు గుట్ట..!!

- కోర్కెలు తీర్చెలక్ష్మినరసింహ స్వామిదీవెనలు,,,,
- ఔషద గుణాలు గల హరిత హరం మల్లూరు గుట్ట,,,
- చింతామణి నీళ్లు తాగుతూ ఎంతో ఆరోగ్యకరం,,సీతక్క
- సీతక్క ఆలోచనలతొనె గుట్ట అభివృద్ధికి అడుగులు,,,
- పర్యాటక కేంద్రంగా భక్తులు విడిది చేయ్యోచ్చు,,
- లక్ష్మి నర్సంహ స్వామి దర్సనం,,మొక్కులు, తీర్థప్రసాదాలు,,,





**మంగపేట (మార్చి 01- డిడి9)**

ఏజెన్సీలొ మరొయాదాద్రిగా విలసిల్లు తున్న మల్లూరుగుట్టను మంత్రులు,ఎంపి కలెక్టర్ ,ఎస్పీ ఆదివారం మద్యాహ్నం సందర్సించారు ఆలయ అధికారులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు మంత్రులు పొంగులేటి,,సీతక్క,,ఎంపి బలరాం నాయక్ కు గనస్వాగతం పలికారు, లక్ష్మినర్సింహస్వామిని దర్సించుకుని మొక్కులు సమర్పించారు మల్లురిగుట్టను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,,ఎం పి బలరాం నాయక్ సందర్సించడం ఇదేప్రథమంగా ఉంది, ఆలయసంప్రదాయం ప్రకారంగా శాలువతొ ఆలయకమిటి చైర్మెన్ సన్మానించారు,,

**మల్లురుగుట్టకు మంచి రోజులు,,,!!**

మరొయాదాద్రివలె విలసిల్లు తున్న యాదగిరిగుట్టకు అభివృద్దిచేసెందుకు మంచి రోజులు వచ్చాయ న్నారు ఉమ్మడివరంగల్ జిల్లాల ఇంచార్జిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు, జిల్లాలోనె కాకుండా పొరుగు జిల్లాలు పొరుగునగల అనేక రాష్టాలు, దేశ ,విదేశాల నుంచి భక్తులు పర్యాటకులు మల్లూ రుగుట్టను సందర్సిస్తున్నారు లక్ష్మినర్సంహస్వామి కరుణ కటాక్షం ఉన్నందువల్లనె వేలాదిగా భక్తులు సందర్సించడం జరుగుతుందన్నారు మరొ యాదాద్రివలె అభివృథ్థికి మాష్టర్ ప్లాన్ రూపొందించి పనులు చేపట్టెందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి కృషిచేస్తామని తెలిపారు మంత్రీసీతక్క ఆలొచనలు, కృషి పట్టుదల మా అందరికంటె బాగుంటుందని కోనియాడారు,,ఈగుట్ట చుట్టు పర్యటించి ప్రాముఖ్యతను అడిగి తెల్సుకున్నారు దీనిశిష్టత, ప్రతీ ఏడాది మార్చి, ఏప్రిల్ లొ లక్ష్మినర్సింహస్వామి కళ్యాణం, మూడురోజూల పాటు నిర్వహిస్తారు,,అత్యం తవైభవంగా ఉంటుంది,,జాతరకుడా చేస్తారు నర్సింహస్వామి కళ్యాణం కమనీయంగా ఉంటుందని మంత్రులకు తెలిపారు ఈగుట్టను వచ్చె ఏడాదిలోగా పనులు చేప ట్టెందుకు మరొకమారు సీతక్కతొ కలిసి మల్లూరు గుట్టను సందర్సించడం జరుగుతుందన్నారు,

**మల్లూరుగుట్ట ప్రాముఖ్యత పొరగాలె,,సీతక్క!!**

మరొక యాదాద్రిగా పేరుగాంచుతున్న మల్లూరు గుట్ట ఎంతొప్రాముఖ్యత పెరుగుతున్నదని మంత్రి సీతక్క అన్నారు లక్ష్మినర్సింహస్వామి కొలువుదీరిన ఈగుట్టను రాబొయెరోజుల్లొ అభివృద్దికి కృషిచేసెందుకు అన్నివిధాల ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి నిధులు మంజూరికి చేయుతనిస్తామని తెలిపారు, గుట్టకిందిబాగంలొ నిరంతరం వాగువలెప్రవహిస్తున్న సెలయెరు చింతామని నర్సింహస్వామి కటాక్షమె అంటుంటారు ఈపాటికి తాగితే ఆరోగ్యం బాగుంటుంది చిత్రవిచిత్రాలు ఈగుట్టొలొ ఉంటాయన్నారు ఈగుట్టకు ఏజెన్సీమనిహరంగా పిలుస్తారని తెలిపారు ఈకార్యక్రమంలొ కలెక్టర్,,ఎస్పీ,,ఏటూరునాగారం ఏ ఎస్పి,,ములుగు డి ఎస్పి ,మంగపేట,,ఏటూరునాగారం సి ఐ ,,,ఎస్సైలు, కాంగ్రేసుపార్టీనాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శిరిష్మా హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**పాలకుర్తి మార్చి 01(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో డాక్టర్ ఏలే శిరిష్మా వారి సొంత శిరిష్మా హాస్పిటల ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేసి, తగిన సూచనలు అందించారు. కంటి చూపు లోపాలు, గుండె సంబంధిత సమస్యలు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు కూడా అందజేశారు ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 1500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు వైద్య పరీక్షలు చేసిన తర్వాత సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయల విలువగల మందులను పంపిణీ చేశారు గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు ఈ వైద్య శిబిరంలో గూడూరు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప ఉప సర్పంచ్ గుగ్గిళ్ళ కళ్యాణ్ వార్డు సభ్యులు రవి, విజయ, మౌనిక, ప్రేమ్ కుమార్ కుమారస్వామి, నాగమణి, సునీత తో పాటుగా గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు పాల్గొన్నారు





# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

**మణుగూరు. మార్చి 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం గుట్ట మల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నాడు పునాటి నారాయణ - సుభద్ర దంపతుల కుమారుడు పూర్ణచంద్రరావు మరియు కీర్తిల వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభవివాహ వేడుకకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేసి వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, సీనియర్ నాయకులు పోల మూరి,లక్ష్మణ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మడేలయ్య దెబ్బ దోబి దండ మూమెంట్ ను స్వీకారంవడ్డే పల్లి రామకృష్ణ

**పాలకుర్తి మార్చి 01(డిడి 9 వార్త)**

పాలకుర్తి లోని చాకలి ఐలమ్మ వారసుల్ని కలిసి చౌరస్తా లో ఉన్న చాకలి ఐలమ్మ @ చిట్యాల ఐలమ్మ విగ్రహం దగ్గర రాష్ట్ర వ్యాప్త మరియు దేశ వ్యాప్త మడేలయ్య దెబ్బ , దోబి దండ మూమెంట్ ను స్వీకారం చుట్టనైనది మరియు..బీసీల ఆత్మ గౌరవ సభగా బీసీల ఆత్మగౌరవ సభగా అదే రకంగా నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామంలో జరిగిన టువంటి అమానుషమైనటువంటి రెండు నెలల పసిపాపను చంపిన అగ్రకుల అహంకారం పై ప్రతి కర చర్యగా రజక కులస్తులు అందరూ మరియు బీసీ వై రాష్ట్ర నాయకులు వడ్డే పల్లి రామకృష్ణ గారి నాయకత్వంలో మాల , మాదిగ మున్నూరు కాపు రజక ,పద్మశాలి.. రాష్ట్ర నాయకులు దండ ఉద్యమానికి స్వీకారం చుట్టారు అగ్ర కుల కులస్థుల బట్టలు పిండమని ఇస్త్రీ చేయమని మైల పనులు మరియు వారి వివాహాలకు లగ్గం పోలు పోయమని చాకలి ఐలమ్మ సాక్షిగా.. చిట్యాల శ్వేతా ఐలమ్మ, చపర్తి కుమార్ గాడ్గే మరియు ఇతర నాయకులు అందరూ ఈ యొక్క సహాయ నిరాకార ఉద్యమానికి శ్రీ మడేలన్న దెబ్బ మరియు రజక ఆత్మ గౌరవ, బీసీ , ఎస్సీల ఆత్మ గౌరవ సభలు ప్రతి గ్రామంలో మండలంలో , జిల్లాల్లో..రాష్ట్ర వ్యాప్తంగా మరియు దేశ వ్యాప్త ఉద్యమంగ మలుస్తామని చెప్పారు.. దీంతో పాటు..రాష్ట్ర వ్యాప్తంగా.. మరియు దేశ వ్యాప్తంగా బీసీల రిజర్వేషన్ అంశం కులగణన అంశం మరియు బీసీల రక్షణ చట్టం తేవాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు

# ఇసుక ట్రాక్టర్ బోల్తా ఇంటర్ విద్యార్థి మృతి

- **కుటుంబం కోసం కష్టపడుతూ,అర్థంతరంగా తనువు చాలించాడు**

**బోనకల్,మార్చి01,(డీడీ9 వార్త):**
కుటుంబ బాధ్యతలను మోస్తూ ఆకస్మిక మరణాలతో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరం.అందుకు నాగులవంచ గ్రామంలో జరిగిన ఇసుక ట్రాక్టర్ ప్రమాదమే ఉదాహరణ,మండల పరిధిలోని శ్రీ రామ్ నాగయ్య అనే వ్యక్తి కుటుంబంలో తన తండ్రికీ చేదోడు వాదోడుగా ఉంటూ వారికీ ఆర్థికంగా చేయూతనందిస్తున్నాడు,ఆదివారం తెల్లవారు జామున జరిగిన ట్రాక్టర్ ప్రమాద ఘటనలో నాగయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు,వివరాల్లోకి వెళ్తే తిమ్మినేనిపాలెం మున్నేరు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తూ నాగులవంచ వద్ద మరొక వాహనాన్ని ఓవర్టేక్ చెయ్యబోయి ట్రాక్టర్ బోల్తా కొట్టిన ఘటనలో ట్రాక్టర్ నడుపుతున్న ఇంటర్ విద్యార్థి శ్రీరాం నాగయ్య (17) అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడు శ్రీరాం నాగయ్య మండల పరిధిలోని గార్లపాడు వాసిగా గుర్తించారు.నాగయ్య ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతూ పరీక్షలకు హాజర్వుతున్నాడు,ఆదివారం సెలవు రావడంతో ఇసుక ట్రాక్టర్ కు వెళ్లినట్లు తెలుస్తోంది, నాగయ్య మరణం ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.ఇటువంటి ఘటనలు సమాజంలో బాధ్యతాయుతమైన వ్యక్తుల అకాల మరణం వల్ల కుటుంబాలకు కలిగే తీరని నష్టాన్ని చూపుతాయి. ఇదిలా ఉండగా కనీసం మైనారిటీ కూడా నిండని వ్యక్తికి వాహనాన్ని అప్పగించిన యజమానిపై కూడా తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.సంఘటన స్థలాన్ని పరిశీలించిన చింతకాని ఎస్ఐ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# సుందిల్లలో అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

- **వేద మంత్రాల నడుమ ఘనంగా కళ్యాణ మహోత్సవం – వేలాదిగా తరలివచ్చిన భక్తులు.**

**డిడి9 వార్త / రామగుండం మార్చి 01:**
రామగిరి మండలం పరిధిలోని సుందిల్ల గ్రామం లో ఉన్న సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఆదివారం కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వవసు నామ సంవత్సర శుద్ధ త్రయోదశి నుంచి చతుర్థి వరకు నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారి మూలవిరాటికి పంచోపచార అభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ స్థాపన, ధ్వజారోహణం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎదురు కోళ్ల ఉత్సవం, పుష్కరాంశ శుభముహూర్తంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సాగాయి.కళ్యాణోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, రామగిరి సేవా సమితి మహిళా సభ్యుల సేవలు, కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# ఆయిల్ పాం రైతన్నకు రేవంత్ ప్రభుత్వం మెగా కానుక

- **వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ రైతులు ఇల్లు సిరిసంపదలతో తులతూగాలి...**
- **మెగా'కానుక: టన్నుకు రూ. 21,546 ఖరారు!గత నెల కంటే టన్నుకు అదనంగా రూ. 1,090 పెంచుతూ నిర్ణయం- ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి సంచలన ప్రకటన..**

**హైదరాబాద్: మార్చి 01( డిడి 9 వార్త)**
తెలంగాణ ఆయిల్ పాం సాగు చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి 'రైతు రాజ్యం' లక్ష్యానికి అనుగుణంగా,వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి పర్యవేక్షణలో, ఆయిల్ ఫెడ్ చైర్మన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి గారు రైతులకు కనీవినీ ఎరుగని తీపి కబురు అందించారు.

**నేటి ప్రకటనలోని ముఖ్యాంశాలు:**

ధరలో భారీ పెరుగుదల: ఫిబ్రవరి 2026 నెలకు గాను ఆయిల్ పాం గెలల ధర టన్నుకు రూ. 21,546/గా నిర్ణయించడమైనది. గత జనవరి నెల ధరతో పోలిస్తే రైతుకు టన్నుకు ఏకంగా రూ. 1,090/ అదనపు లాభం చేకూరుతోంది.

దేశంలోనే మేటి రికవరీ (20.01% OER): చైర్మన్ జంగా రాఘవ రెడ్డి గారి చొరవతో అప్పారావుపేట, అశ్వారావుపేట ఫ్యాక్టరీలలో నూతన యంత్రాలను ఏర్పాటు చేశాం. దీనివల్ల ఆయిల్ రికవరీ రేటు (OER) 20.01% కి పెరిగింది. ఈ సాంకేతిక విప్లవమే రైతుకు దేశంలోనే అత్యధిక ధర దక్కేలా చేసింది.

లక్షా యాభై వేల వార్షిక ఆదాయం :ఈ పంట ద్వారా రైతులకు ఎకరానికి ఏటా రూ. 1.50 లక్షల వరకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం.ఇది సంప్రదాయ పంటల కంటే ఎంతో మెరుగైనది.

స్వయం సమృద్ధి దిశగా అడుగులు: దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పాం సాగు జరగాలన్న లక్ష్యంలో తెలంగాణ సింహభాగం వహించబోతోంది. వచ్చే ఏడాది మరో 2 లక్షల ఎకరాల్లో సాగు విస్తరణకు చర్యలు చేపట్టాం.



రైతుకు 'పెద్ద కొడుకు'వంటి భరోసా: కోతుల బెడద లేదు, మార్కెటింగ్ టెన్షన్ లేదు.తోట వద్దకే వచ్చి గెలలు కొనుగోలు చేసేలా ఆయిల్ ఫెడ్ పకడ్బందీ వ్యవస్థను రూపొందించింది.

**"రైతు సంక్షేమమే మా ఏకైక అజెండా"– శ్రీ జంగా రాఘవ రెడ్డి**

"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సుమారు 33,500 మంది రైతులు 1,07,400 ఎకరాల్లో కొత్తగా సాగు మొదలుపెట్టారు.మంత్రి తుమ్మల గారి మార్గదర్శకత్వంలో ఆయిల్ ఫెడ్ సంస్థను లాభాల బాటలో నడిపిస్తూ, ఆ లాభాలను నేరుగా రైతులకే అందజేస్తున్నాం.

జనవరి కంటే టన్నుకు రూ. 1,090/ పెంచి ఇవ్వడం మా చిత్తశుద్ధికి నిదర్శనం. ఆయిల్ పాం సాగుతో రైతన్న ఇల్లు సిరిసంపదలతో తులతూగాలి."శ్రీ జంగా రాఘవ రెడ్డి, చైర్మన్,తెలంగాణ ఆయిల్ ఫెడ్. ముగింపు:ప్రభుత్వం అందిస్తున్న రూ. 456 కోట్ల సబ్సిడీని,పెరిగిన ధరలను సద్వినియోగం చేసుకొని ప్రతి రైతన్న ఆయిల్ పాం సాగు దిశగా అడుగులు వేయాలని కోరుతున్నాం.

# మణుగూరు ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం..

- **ఎస్ సి వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించిన ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు.**

**మణుగూరు. మార్చి 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని బాపనకుంట గ్రామంలో ఆదివారం నాడు ఎమ్ ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్ సి వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించారు. మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్ సి వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించి జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొమ్ము. హుస్సేన్ మాదిగ,చిట్యాల. రజిత మాదిగ,ఊసీల.కొండయ్య మాదిగ, చెక్క. రమేష్ మాదిగ,గంగపురి.మోహనరావు మాదిగ,జింక. శ్రీను మాదిగ,తేలే. కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలలో నూతన లెర్నింగ్ విధానాల ఆవిష్కరణ

**పాలకుర్తి మార్చి 01(డిడి 9 వార్త)**

పాలకుర్తి మండల కేంద్రంలోని స్థానిక సిద్ధార్థ విద్యాలయంలో నూతన లెర్నింగ్ విధానాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ జక్కుల రవీందర్ గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు 20262027 విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ఆధునిక బోధనా విధానాలను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా LEAD సంస్థ ఆధ్వర్యంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు డిజిటల్ కంటెంట్‌తో బోధన అందించనున్నట్లు వెల్లడించారు. లీడ్ సంస్థ ప్రతినిధి సయ్యద్ జానీ గారు డిజిటల్ పాఠాల ప్రాముఖ్యత, విద్యార్థుల అవగాహన పెంపుకు దాని ఉపయోగాలను వివరించారు అదేవిధంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం ఇన్ఫినిటీ లెర్నింగ్ ద్వారా ఐఐటి, నీట్ ఫౌండేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా

శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్‌కు చెందిన వేణుగోపాల్ గారు మాట్లాడుతూ ఐఐటి, నీట్ పరీక్షల ప్రాముఖ్యత, పోటీ పరీక్షలకు ముందస్తు ప్రణాళికతో సిద్ధమవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.




ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాలలో అమలు చేస్తున్న నూతన బోధనా విధానాలు విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు

# బీజాపురం అడవుల్లో భారీ గోదాం పట్టుబడె...!!

- **బాంబులతయారీకి దోహదపడె ఆయిల్,డ్రమ్ములు,,,**
- **నల్గొండనుంచి బీజాపూర్ కు రవాణా అన్నల భారీ కారాగారం వెలుగులోకి,,,**
- **భద్రతా బలగాలకు భారీగా చిక్కెను,,,**
- **ఈ ఆయిల్ తొ రాకెట్ లాంచర్లు తయారీ కి దోహదం,,**
- **పట్టుపడిన ఓ కొరియర్ ఇచ్చి న సమాచారం తొ బయటకు**
- **200 కొట్లావిలువగల భారీ గోదాం గుట్టు రట్టు,,,**



**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 01**

చత్తీష్ గడ్ లోని బీజాపూర్ అడవుల్లొ అన్నలకు చెందిన భారీ అయిల్ గోదాం పట్టుబడెను, విశ్వాసనీయ వర్గాలసమాచారం మేరకు ముంబాయి నుంచి హైద్రాబాద్ అక్కడి నుంచి బీజాపూర్ అడవుల్లోకి కంటైనర్లలొ ఆయిల్ డ్రమ్ములు సరఫరా కావడంపై పోలీసులకు అనుమానాలు వచ్చినట్లు తెల్సింది,,వారంరోజుల కిందట దండకారణ్యంలొ దళకమాండర్ ను దారుణంగా పైస్తాయి సబ్యులు హత మార్చిన విషయం పై హంతకుల కోసం గ్రెహౌండ్స్ బలగాలు దండకారణ్యంలొ జల్లెడపడుతున్నాయి ఈక్రమంలొ అడవుల్లొ నల్లబరకాలు వేసి ఉన్నాయని ను అనుమానం వచ్చితనిఖీచేశారు అందులొభారీ ఎత్తుననూనె టిన్నులు, డ్రమ్ములు నిలువలేదు ఉన్నాయి మావొయిస్టలకు చెందిన ఓక కొరియర్ అడవిలొ ఆ డెన్ నుంచి కాలినడకన గ్రామానికి వస్తున్నాడు, పోలీసులకు తారాసపడ్డాడు అతనిపై అనుమానం రావడంతొ అదుపులోకి తీసుకుని విచారించినట్లు, సమాచారం ఉన్నది ఉన్నట్లుతెలపమని కోరెను లేకపోతె ఇబ్బంది పడతావని అనడంతొ అడవిలొ ఉన్నగుడారం, అందులోకి ఆయిల్ టిన్నులు,,డ్రమ్ములు ఏవిధంగా వచ్చాయె పూసగుచ్చినట్లు పోలీసులకు తెలిపెను ఆపైన అతన్ని వదిలివేసెను ,,

**ఆయుదాలుపేలుటకు ఆయిల్ దోహదం,,,!!**

అన్నల ఆయుదాలు పేల్చెసమయంలొ ఈ ఆయిల్ రాస్తె పటుత్వం పెరుగును రాకెట్ లాంచర్లు సైతం శక్తివంతంగా పనిచేస్తాయని అందుల్లనె భారీ ఎత్తున తెప్పించినిల్వలు ఉంచినట్లు డెన్ వద్దకాపలా ఉన్నవారు మేన్ తెలితినట్లు సమాచారం, భారీ ఎత్తున నిల్వలు ఉన్నట్లు కనిపెట్టారు ఈరహష్యగుడారం పోలీసులకు పట్టుబడటం సంచలనం రేపుతుంది,,మునుపెన్నడు లేనవిధంగా అన్నలు ఆయిల్ ను భారీమొత్తంలొ సేకరించడం రాష్టంలోనె ఆశ్చర్యం కలిగించింది అంతెకాకుండా 200 కోట్లవిలువ చేస్తాయని వెలుగులోకి వచ్చినట్లు తెల్సింది, దీనినిబట్టి ఇంతెకాకుండా ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయె గాలింపుచేపట్టినట్లు సమాచారం, చత్తీష్‌గడ్ ,,బీజాపూర్ తెలంగాణా,,ఏ పి లొ సైతం తెలవడంతొ కలకలం రేపింది,



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

**గోవిందరావుపేట, మార్చి1( డి డి 9 వార్త)**

మండల కేంద్రానికి చెందిన కొంగర అప్పారావు కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదివారం పరామర్శించారు.మృతుడి నివాసానికి వెళ్లిన మంత్రి సీతక్క, కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి బాధను పంచుకున్నారు. ఈ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కుటుంబానికి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న సహాయాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, కార్మికశాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి సోమయ్య, సర్పంచ్ లావుద్య జోగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా కంకణాల నర్సయ్య ఎన్నిక – శాలువాతో ఘన సత్కారం

- **శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు..**

**గోవిందరావుపేట, మార్చి1(డి డి 9 వార్త)**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన కంకణాల నర్సయ్య గారు ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నిక కావడంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో ఈ సత్కార కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.

కార్యక్రమంలో చల్వాయి సర్పంచ్ మేకల రాధ సుదర్శన్, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గుండెబోయిన నాగలక్ష్మి (మాజీ ఎంపీటీసీ), అనిల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తేళ్ల హరిప్రసాద్, పులుగుజ్జు వెంకన్న, మిర్యాల యాదగిరి రెడ్డి, గోవిందరావుపేట సర్పంచ్ లావుడ్య జోగ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ, యూత్ నాయకులు తాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల అభివృద్ధి, వ్యవసాయ రంగ పురోగతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## మల్లూరు దేవస్థానం ను అభివృద్ధి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుంది...

- **రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ & రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ..**
- **దేవస్థానం అభివృద్ధి పైన కచ్చితమైన ప్రణాళిక అందించాలి అని అధికారూలని అదేశించిన...**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ...**

**మంగపేట ఫిబ్రవరి 01 డీడీ 9 వార్త**

మంగపేట మండలం మల్లూరు గ్రామం లో స్వయంభూ గా వెలిసిన శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి వారిని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,పినపాక శాసన సభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ,భద్రాచలం శాసన సభ సభ్యులు తెల్లం వెంకట్రావు లతో కలిసి స్వామి వారినీ దర్శించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, అదేవిధంగా అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచన చేసిన తర్వాత ఆలయ పూజారులు రాష్ట్ర మంత్రులకు అదేవిధంగా శాసన సభ సభ్యులకు ఆలయ విశిష్టతను కూలంకషంగా వివరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం చింతామణి జలపాతం వద్ద పరిశీలించిన అనంతరం దేవాలయం అభివృద్ధి కీ అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం గా ఉందని, రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని ఘాట్ నిర్మాణంకూ గోదావరి పరిసరాలను పర్యవేక్షణ చెయ్యాలి అని అధికారులను అదేశించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, MRO తోట రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా, మండల అధికారులు, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు..

## గోదావరి నది పుష్కరాలకు పూసూరులో ఘాట్ ఏర్పాటు చేయాలి

**వాజేడు,మార్చి 01,(డిడి9 వార్త):**

ములుగు జిల్లాలోని వాజేడు మండలం పూసూరు గ్రామంలో 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే పుష్కరఘాట్ నిర్మించాలని నేతకాని హక్కుల పోరాట సమితి మండల యూత్ అధ్యక్షుడు జనగాం ప్రసాద్ రావు ప్రభుత్వాన్ని కోరారు. నిరంతరం ప్రవహించే గోదావరి నది తీరంలో ఉన్న పూసూరు గ్రామం భక్తులకు సౌకర్యవంతమైన ప్రదేశమని ఆయన తెలిపారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రవాణా, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత వంటి మౌలిక వసతులు ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు. పూసూరులో ఇప్పటికే ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండటంతో ఇక్కడ ఘాట్ నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరిగి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.





## జగ్గారం గ్రామ పంచాయితీలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:మార్చి01(డి డి 9 వార్త)**

దమ్మపేట మండలం జగ్గారం గ్రామ పంచాయతీలో గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు ఈరోజు ఉదయం పర్యటించారు ఈసందర్భంగా బూరుగుగుంపు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నసమస్యలను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్నారు పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించి కాంపౌండ్ వాల్ నిర్మాణం త్వరలోనే చేపడుతామని హామీ ఇచ్చారు అదేవిధంగా స్థానికంగా ఉన్న చెరువులకు పూడిక తొలగింపు చేపట్టి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక నాయకులు కోరగా సంబంధిత శాఖాధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు

బూరుగుగుంపు గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ఉప్పు చిన్నవెంకటేశ్వరరావు గారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ వంకా జానకీరాముడు, ఉపసర్పంచ్ వాడే రామ్మూర్తి , కారం శ్రీరాములు , సోయం వెంకటేశ్వరరావు , సోయం వసంతరావు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి , ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## మాదిగ అమరవీరుల త్యాగాలే ఎస్సీ వర్గీకరణ సాధనకు బలమైన పునాది

- **ఎం.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ.**

**గోవిందరావుపేట, మార్చి 1( డి డి 9 వార్త )**

మండలం లోని పసర గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు తోకల రాంబాబు మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా ఎం.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన దీర్ఘకాల పోరాటం ఫలితంగానే వర్గీకరణ సాధ్యమైందన్నారు. మూడు దశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో అనేక ఘట్టాల్లో మాదిగ అమరవీరులు వీరోచిత పాత్ర పోషించారని, వారి త్యాగాల ఫలితమే ఈ సాధన అని పేర్కొన్నారు.

జాతి లక్ష్య సాధన కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన అమరవీరులకు జోహార్లు తెలుపుతూ, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి కన్నీటి నివాళులు అర్పించారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పసుల భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ పసర గ్రామ కమిటీ సభ్యులు సుంచు యాకోబు మాదిగ, తిక్క దుర్గారావు మాదిగ, పసుల సాంబయ్య మాదిగ, వేల్పుల సాంబయ్య మాదిగ, మస్కా ప్రభాకర్ మాదిగ, తిప్పనపల్లి సురేష్ మాదిగ, ఆత్కూరి రఘు మాదిగ, మస్క రవి మాదిగ, పురుషోత్తం రవి మాదిగ, ఆతుకూరి నరేష్మాదిగ, ఆర్ ఆర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మచ్చ...

- **అశ్వారావుపేటలో విస్తృతంగా నాయకులతో కలిసి పర్యటించిన అశ్వారావుపేట నియోజకవర్గ మాజీఎమ్మెల్యే బిఆర్ఎస్, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గారు...**

**అశ్వరావుపేట:మార్చి 01(డిడి 9 వార్త)**

గంగారం గ్రామంలోఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన BRS యువ నాయకుడు అల్లూరి నవీన్ గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు.

BRS నాయకుడు సోమాని రమేష్ గారి మేనల్లుడు హేమంత్ వివాహం ఇటీవలే జరగగా నేడు వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఇటీవలే జరిగిన దాడిలో గాయపడిన BRS కార్యకర్త నార్లపాటి ప్రదీప్ గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు..

కోటగిరి కిషోర్ గారి కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జజ్జూరి వెంకన్నబాబు గారు,సీతారామస్వామి ,మాజీ జడ్పిటిసి జూపల్లి రమణారావు ,మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి , వగ్గెల పూజ ,మోహన్ రెడ్డి ,యుఎస్ ప్రకాష్ ,సంకప్రసాద్ ,టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ ,కాసాని నాగ శేష పద్మ(చంద్రమోహన్) ,జూపల్లి పద్మజ , కౌన్సిలర్లు కొల్లి రవి కిరణ్,డా.భూక్యా ఉదయ జ్యోతి(ప్రసాద్) ,జజ్జూరపు శ్రీరామ్ మూర్తి ,గూడవర్తి వెంకటేశ్వరరావు ,చందా



లక్ష్మీ నర్సయ్య ,చిక్కం గోపి కృష్ణ,గోవింద్ ,మల్లాయిగూడెం మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ ,వేదాంతపురం మాజీ సర్పంచ్ శివప్రసాద్ ,వేదాంతపురం ఉప సర్పంచ్ విరరాజు ,ఏలేటి పార్వతి , చిన్నబ్బాయి ,ఆరేపల్లి రాంబాబు ,తగరం జగన్నాథం , నారం సూరిబాబు ,సంగీత నాగేశ్వరరావు ,భోగి చెన్నారావు ,ముత్తేశ్వరరావు ,దిలీప్ ,తగరం హారి ,అమీర్ ,ఏసు ,బన్ను ,ధర్మ ,సాత్విక్ , మొదలైన ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.....





# కన్నులపండువగా శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవం

- *శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- స్వామి వారి కళ్యాణం సందర్బంగా పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం....
- స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులు.....
- గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం.....

**జనగామ మర్చి 1 (డిడి 9వార్త ) బ్యూరో**

తిరుమలనాథ స్వామి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే గారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీర్వచనాలు అందజేశారు. ఆ తర్వాత శ్రీ తిరుమలనాథ స్వామి వారికీ కళ్యాణ పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ వేడుకను తిలకించారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.... శ్రీ తిరుమలనాథ కళ్యాణమహోత్సవానికి హాజరై స్వామి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తిరుమలనాథ స్వామి ఆశీస్సులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని ప్రార్థించారు. రానున్న రోజులలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నీల నర్సింహులు, ఈవో వంశీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జులుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, కౌన్సిలర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో అత్యాధునిక వసతులతో ఆసుపత్రి భవనం

- చర్లలో రూ. 10.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంఖుస్థాపన
- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే శంఖుస్థాపన



**చర్ల, మార్చి 1 (డిడి 9 వార్త )**

చర్ల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం నూతన 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్,ఐఏఎస్ , ఐటీడీఏ పీవో బి.రాహుల్,ఐఏఎస్, ఏఎస్పీ విక్రాంత్ సింగ్,ఐపీఎస్ తో కలిసి మంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) నిధులతో రూపాయలు 10.70 కోట్ల తో ఈ అత్యాధునిక ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

శంఖుస్థాపన అనంతరం ఆసుపత్రిలో అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులను, సిబ్బందిని మంత్రి పొంగులేటి ప్రత్యేకంగా అభినందించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడుతూ, వారికి ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చర్ల మండలంలోని మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమైనదని భవిష్యత్తులో ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిందని తెలిపారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలు లభిస్తాయని ఆయన అన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఈ నూతన భవనం అందుబాటులోకి వస్తే స్థానిక గిరిజనులకు మరియు ప్రజలకు పెద్ద ఊరట లభిస్తుందని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు .

ఈ కార్యక్రమంలో డీసిహెచ్ఓ రవి బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతనంగా ఎన్నికైన చర్ల, దుమ్ముగూడెం మండలాల సర్పంచులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సర్పంచులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మాణిక్యపురంలో ఉపాధి హామీ పథకం కింద నర్సరీ ప్రారంభం

**జనగామ మర్చి 1(డిడి 9వార్త ) బ్యూరో**

మాణిక్యపురం గ్రామంలో (MGNREGS) ఉపాధి హామీ పథకం లో భాగంగా మొక్కల పెంపకం (నర్సరీ) కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చౌదరపల్లి విజయ్ భాస్కర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా నర్సరీల స్థాపన ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం ప్రధాన లక్ష్యమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నర్ర మహేశ్వర్ రెడ్డి , వార్డు సభ్యులు చౌదరపల్లి రోశయ్య గారు, చౌదరపల్లి పద్మ గారు, బడికే కనక లక్ష్మీ గారు, బుగ్గ పృథ్వీరాజు గారు, వడగం లక్ష్మయ్య గారు, చాపల కనక లక్ష్మీ గారు, మహిళా స్వాతి గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.